# ‘ఎన్నినాళ్ల స్వప్నమిది’ గేయాన్ని రచించిన కవి ఎవరు?

**ఫిబ్రవరి 10 తరువాయి**




గ్రూప్స్ ప్రత్యేకం

ఉద్యమ చరిత్ర

**22. పెద్దమనుషుల ఒప్పందంలో తెలంగాణ ప్రాంత నాయకులు కానివారు ఎవరు?**
ఎ. కేవీ రంగారెడ్డి
బి. నీలం సంజీవ రెడ్డి
సి. జీవీ నర్సింగరావు
డి. బూర్గుల రామకృష్ణారావు
**జవాబు : బి**

**వివరణ :** పెద్ద మనుషుల ఒప్పందం 1956
- ఢిల్లీలోని హైదరాబాద్ హౌజ్ అతిథి గృహంలో 1956, ఫిబ్రవరి 20న ఆంధ్ర, తెలంగాణ నాయకుల మధ్య పెద్దమనుషుల ఒప్పందం జరిగింది.
- కేంద్ర హోంమంత్రి గోవింద్ వల్లభ్‌పంత్ సమక్షంలో ఈ చర్చలు జరిగాయి
- ఈ సమావేశానికి హాజరైన నాయకులు

**తెలంగాణ ప్రాంతానికి చెందినవారు**
1. కేవీ రంగారెడ్డి (రెవెన్యూ శాఖ మంత్రి)
2. మర్రి చెన్నారెడ్డి (ప్రణాళిక శాఖ మంత్రి)
3. జీవీ నర్సింగరావు (హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు)
4. బూర్గుల రామకృష్ణారావు (హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి)

**ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు**
5. బెజవాడ గోపాల్ రెడ్డి (ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి)
6. నీలం సంజీవరెడ్డి (ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి)
7. సర్దార్ గౌతు లచ్చన్న (ఆంధ్ర రాష్ట్ర మంత్రి)
8. అల్లూరి సత్యనారాయణ రాజు (ఆంధ్ర రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు)

- పెద్ద మనుషుల ఒప్పందంలో అంగీకారం కుదిరిన 14 అంశాలపై 8 మంది సంతకాలు చేశారు.
- అయితే ఈ ఒప్పందంపై సంతకం చేసిన వారందరు కాంగ్రెస్ పార్టీ వారే కావడం, మిగతా పార్టీల ప్రతినిధులకు ఈ సమావేశంలో ప్రాతినిధ్యం లేకపోవడం గమనించాల్సిన విషయం

**నోట్ :** గౌతు లచ్చన్న కృషికార్ లోక్‌పార్టీ నాయకుడు. ఈ పార్టీ కాంగ్రెస్ భాగస్వామ్య పార్టీ
- ఈ ఒప్పందం గురించి కేవీ రంగారెడ్డి తన ‘ది స్ట్రగుల్ ది బిట్రేయల్’ అనే గ్రంథంలో పేర్కొన్నాడు.

**23. పెద్ద మనుషుల ఒప్పందంలో ఆంధ్రప్రాంత నాయకులు కానివారు ఎవరు?**
ఎ. బెజవాడ గోపాల్‌రెడ్డి
బి. నీలం సంజీవ రెడ్డి
సి. అల్లూరి సత్యనారాయణ రాజు
డి. జేవీ నర్సింగరావు
**జవాబు : డి**

**వివరణ :** పెద్దమనుషుల ఒప్పందం – 1956
- ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ అతిథిగృహంలో 1956, ఫిబ్రవరి 20న ఆంధ్ర, తెలంగాణ నాయకుల మధ్య పెద్దమనుషుల ఒప్పందం జరిగింది.
- కేంద్ర హోంమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ సమక్షంలో ఈ చర్చలు జరిగాయి.
- విశాలాంధ్ర ఏర్పాటు కోసం జరిగే చర్చల్లో భాగంగా ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి ముఖ్యమంత్రులను, కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను, ఇద్దరు చొప్పున మంత్రులను కేంద్ర ప్రభుత్వం ఢిల్లీకి పిలిపించింది.
- ఆంధ్ర, తెలంగాణ నాయకులు మొదట కేంద్ర హోంమంత్రి గోవింద్ వల్లభ్ పంత్ ఇంట్లో చర్చలు జరిపిన అనంతరం, 1956, ఫిబ్రవరి 20న ఢిల్లీలోని హైదరాబాద్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందాన్నే పెద్దమనుషుల ఒప్పందం అంటారు.
- ఒప్పందంలో తెలంగాణ ప్రాంతం నుంచి నలుగురు నాయకులు, ఆంధ్రప్రాంతం నుంచి నలుగురు నాయకులు పాల్గొన్నారు.
- ఈ సమావేశానికి హాజరైన నాయకులు : తెలంగాణ ప్రాంతానికి చెందినవారు..
1. కేవీ రంగారెడ్డి (రెవెన్యూ శాఖ మంత్రి)
2. మర్రి చెన్నారెడ్డి (ప్రణాళిక శాఖ మంత్రి)
3. జీవీ నర్సింగరావు (హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు)
4. బూర్గుల రామకృష్ణారావు (హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి)

**24. తెలంగాణ ప్రాంతీయ కమిటీ చైర్మన్ వరుసక్రమంలో అమర్చండి.**
1. అచ్యుత రెడ్డి 2. హయగ్రీవాచారి
3. చొక్కారావు 4. రాజమల్లు
ఎ) 4, 3, 2, 1 బి) 1, 2, 3, 4
సి) 1, 2, 4, 3 డి) 4, 3, 1, 2
**జవాబు : బి**

**వివరణ –**
- తెలంగాణ ప్రాంతీయ కమిటీ 1958లో ఏర్పడింది. అచ్యుతరెడ్డిని దాని మొదటి అధ్యక్షుడిగా నియమించారు.
- ఆయన కొడంగల్ నియోజకవర్గం నుంచి శాసన సభ సభ్యుడిగా, భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా పనిచేశారు
- తెలంగాణ ప్రాంతీయ కమిటీ 1974లో ఆరు సూత్రాల ఫార్ములా ఆమోదించిన తరువాత రద్దు చేశారు
- ఆంధ్రప్రదేశ్ జెంటిల్‌మెన్స్ ఒప్పందంపై 1956, ఫిబ్రవరి 20న తెలంగాణ, ఆంధ్ర నాయకులు సంతకం చేశారు
- ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణను వివక్ష చేయకుండా నిరోధించడానికి రక్షణలు అందించింది.
- ఈ ఒప్పందం ఉల్లంఘనలు తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటానికి కారణాల్లో ఒకటిగా పేర్కొన్నారు.

**హయగ్రీవా చారి**
- ఆయన 1916, నవంబర్ 25న వరంగల్ జిల్లా ధర్మసాగర్‌లో జన్మించారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు దగ్గర సహచరుడిగా ఉన్నారు.
- ఆయన వరంగల్‌లో ఆయుర్వేద కాలేజీ, ప్రాంతీయ ఇంజినీరింగ్ కాలేజీ స్థాపనలో, వరంగల్ నగరం, జిల్లా అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారు.

**జువ్వాడి చొక్కారావు**
- ఆయన తెలంగాణకు చెందిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు
- ఆయన లోక్‌సభకు కరీంనగర్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ ఎంపీగా పనిచేశారు.
- ఆయన 8, 9, 10వ లోక్‌సభలకు ఎన్నికయ్యారు.

**కోదాటి రాజమల్లు**
- ఆయన భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మొదటి సభకు చెన్నూరు నియోజకవర్గం నుంచి ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారు.
- తక్కువ స్థాయి పేద ప్రజలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన అత్యంత నిజాయితీగల కృషి వల్ల 1952 నుంచి 1983 వరకు ఎన్నికల్లో నిరంతరం విజయం సాధించారు.
- ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు మంత్రిగా పనిచేశారు. ఆయన 1983లో లోక్‌సభ సభ్యునిగా, దళితుల కమిషన్ అధ్యక్షునిగా ఉండి హఠాత్తుగా మరణించారు.

**25. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు సంబంధించి ‘ఎన్నినాళ్ల స్వప్నమిది’ అనే గేయాన్ని రచించిన కవి ఎవరు?**
ఎ. అయ్యదేవర కాళేశ్వరరావు
బి. కల్లూరి సుబ్బారావు
సి. పుచ్చలపల్లి సుందరయ్య
డి. దాశరథి రంగాచార్య
**జవాబు : డి**

**వివరణ :** ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు సందర్భంగా ‘ఎన్నినాళ్ల స్వప్నమిది’ అనే గేయాన్ని దాశరథి రంగాచార్య రచించారు.

**26. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ రూల్ – 1959ను 1959, మార్చి 21న ప్రవేశపెట్టింది
2. ఈ చట్టం ప్రకారం 12 ఏళ్లు తెలంగాణలో నివసిస్తే స్థానికత వర్తిస్తుంది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : ఎ**

**వివరణ –** ఈ చట్టం ప్రకారం 15 సంవత్సరాలు తెలంగాణలో నివసిస్తే స్థానికత వర్తిస్తుంది.

**27. తెలంగాణ ప్రాంతీయ కమిటీ చేపట్టిన కింది కార్యక్రమాలను గుర్తించండి.**
1. హైదరాబాద్‌లోని అమీర్‌పేట్‌లో ఉన్న ప్రకృతి చికిత్స ఆస్పత్రి గ్రాంట్‌ను మంజూరు చేసింది
2. 1961–63 మధ్య తెలంగాణ మిగిలిన నిధులతో వివిధ పథకాలను రూపొందించింది
3. ఉస్మానియా యూనివర్సిటీకి మూడు కోట్ల నిధులు మంజూరు చేసింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3 సరైనవి
**జవాబు : డి**

**వివరణ – ప్రాంతీయ కమిటీ చేపట్టిన కార్యక్రమాలు :**

**విద్యారంగం :**
- విద్యారంగంలో ప్రాంతీయ ప్రయోజనాలను పరిరక్షించడంలో ప్రాంతీయ కమిటీ సమర్థవంతంగా వ్యవహరించింది

**ప్రజారోగ్యం**
- ప్రజారోగ్యం విషయంలో ప్రాంతీయ కమిటీ చక్కటి పాత్రను నిర్వహించింది. హైదరాబాద్‌లోని అమీర్‌పేట్‌లో ఉన్న ప్రకృతి చికిత్స ఆస్పత్రికి గ్రాంట్‌ను మంజూరు చేసింది.

**టీఆర్సీ పథకాలు**
- ప్రాంతీయ కమిటీ 1961–63 మధ్య తెలంగాణ మిగులు నిధుల నిమిత్తం వివిధ పథకాలను రూపొందించి అమలు చేశారు. ఈ పథకాలను తెలంగాణ రీజినల్ కమిటీ పథకాలు అనేవారు.
- ఈ పథకాలన్నింటిలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ప్రతిపాదిత గ్రాంట్ మంజూరు చాలా ముఖ్యమైనవి. ఈ పథకం కింద ఉస్మానియా యూనివర్సిటీకి రూ. 3 కోట్ల నిధులు మంజూరు చేస్తూ, ఆ నిధులు తెలంగాణ ప్రాంతంలో విద్యుదీకరణ వినియోగ నిమిత్తం విద్యుత్ బోర్డ్స్ పదేళ్ల అభివృద్ధి బాండ్ల రూపంలో ఉంచాలని నిర్ణయించారు. ఆ బాండ్ల మీద వచ్చే వడ్డీతో యూనివర్సిటీ అభివృద్ధి పథకాలను చేపట్టాలని నిర్దేశించింది.
- స్థానిక సంస్థలు : గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాల వంటి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జాతీయ స్థాయిలో ఎన్నికల సంఘం వంటి వ్యవస్థను రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయాలని టీఆర్సీ సూచించింది.
- అదేవిధంగా స్థానిక సంస్థల నియోజకవర్గాల పునర్విభజన కోసం స్వతంత్ర ప్రతిపత్తిగల సంఘాన్ని ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది.

**28. పెద్దమనుషుల ఒప్పందంలోని 14 అంశాల్లో లేని కింది అంశాన్ని గుర్తించండి.**
ఎ. తెలంగాణలో 15 ఏళ్లు స్థిర నివాసం ఉన్న వారిని మాత్రమే ఉద్యోగం పొందడానికి స్థానికుడిగా పరిగణిస్తారు
బి. తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం తెలంగాణ ప్రాంతీయ మండలిని ఏర్పాటు చేయాలి
సి. మంత్రివర్గంలో ఆంధ్ర ప్రాంతం వారు 60 శాతం తెలంగాణ ప్రాంతం నుంచి 40 శాతం ఉండాలి
డి. తెలంగాణ ప్రాంతంలోని వ్యవసాయ భూముల అమ్మకాన్ని ప్రాంతీయ మండలి ఆధీనంలో ఉండాలి
**జవాబు : ఎ**

**వివరణ :**
- తెలంగాణలో 15 ఏళ్లు స్థిర నివాసం ఉన్న వారిని మాత్రమే ఉద్యోగం పొందడానికి స్థానికుడిగా పరిగణిస్తారు

**29. పెద్ద మనుషుల ఒప్పందం–1956 గురించి కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
1. పెద్దమనుషుల ఒప్పందంలో అంగీకారం కుదిరిన 16 అంశాలపై 8 మంది సంతకాలు చేశారు
2. ఈ ఒప్పందంపై సంతకం చేసినవారందరూ కాంగ్రెస్ పార్టీ వారే

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : బి**

**వివరణ –** ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ అతిథి గృహంలో 1956, ఫిబ్రవరి 20న ఆంధ్ర, తెలంగాణ నాయకుల మధ్య పెద్దమనుషుల ఒప్పందం జరిగింది
- కేంద్ర హోం మంత్రి గోవింద్ వల్లభ్ పంత్ సమక్షంలో ఈ చర్చలు జరిగాయి
- పెద్దమనుషుల ఒప్పందంలో అంగీకారం కుదిరిన 14 అంశాలపై 8 మంది సంతకాలు చేశారు. అయితే ఈ ఒప్పందంపై సంతకం చేసిన వారు కాంగ్రెస్ పార్టీ వారే కావడం, మిగతా పార్టీల ప్రతినిధులకు ఈ సమావేశంలో ప్రాతినిధ్యం లేకపోవడం గమనించాల్సిన విషయం

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



**విద్య, ఉద్యోగ సమాచారం**

## బీబీనగర్ ఎయిమ్స్‌లో...

**బీబీనగర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 75
- **పోస్టులు:** సీనియర్ రెసిడెంట్
- **విభాగాలు:** అనస్థీయాలజీ, అనాటమీ, బయోకెమిస్ట్రీ, ఈఎన్‌టీ, మైక్రోబయాలజీ, పాథాలజీ, ఫిజియాలజీ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 28
- **వెబ్‌సైట్:** https://aiimsbibinagar.edu.in

## ఐఈఎస్/ఐఎస్ఎస్ఈ-2025

**ఇండియన్ ఎకనామిక్ సర్వీస్ (ఐఈఎస్), ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ (ఐఎస్ఎస్) ఎగ్జామినేషన్-2025 నోటిఫికేషన్‌ను యూపీఎస్సీ విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 47
- **పోస్టులు:** ఇండియన్ ఎకనామిక్ సర్వీస్, ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 4
- **వెబ్‌సైట్:** https://upsc.gov.in

## సీఎస్ఐఆర్-ఎన్ఐవోలో...

**గోవాలోని సీఎస్ఐఆర్- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ (సీఎస్ఐఆర్-ఎన్ఐవో)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 17
- **పోస్టులు:** సైంటిస్ట్
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 17
- **వెబ్‌సైట్:** https://www.nio.res.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
- గ్రూప్–1 : పోటీ పరీక్షల ఉపయుక్తం, జూనియర్ ఇంటర్ మోడల్ పేపర్, కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఉష్ణ మండల ఎడారులు లేని ఖండం అని దేన్ని అంటారు?

**భారతదేశం - వ్యవసాయం**

**ఫిబ్రవరి 11 తరువాయి**

**33. జతపరచండి.**
1. స్మాగ్ — ఎ. భూమి ఉపరితలంపై అల్ప ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు మంచు బిందువు వలె ఏర్పడటం
2. తుహినం — బి. కర్మాగారాల వద్ద పొగ మంచు, కలుషిత వాయువుతో (సల్ఫర్)తో కలిసి ఏర్పడుతుంది
3. హీజ్ — సి. పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పడే దట్టమైన పొగమంచు
4. పొగమంచు — డి. భూమి ఉపరితలంపై ఉష్ణోగ్రతలు తుషార స్థానం కంటే తక్కువ ఉన్నప్పుడు గాలిలోని నీటి ఆవిరి, దుమ్ము, ధూళికణాల చుట్టూ నీటి బిందువుల వలె వేలాడుతుంటాయి

1. 1–బి, 2–సి, 3–ఎ, 4–డి
2. 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
3. 1–సి, 2–బి, 3–ఎ, 4–డి
4. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి

**34. జతపరచండి.**
1. పర్వతీయ వర్షపాతం — ఎ. నీటి ఆవిరితో కూడిన గాలులు పర్వతాలుగా గాని ఎత్తయిన ప్రాంతాలుగా గానీ, అడ్డమొచ్చినప్పుడు ఏర్పడే వర్షపాతం
2. సంవహన వర్షపాతం — బి. భూ ఉపరితలంపై గాలి పొరలను వేడెక్కి వ్యాకోచం చెంది తేలికై పోయి చల్లబడి వర్షపాతాన్నిస్తాయి
3. చక్రవాత వర్షపాతం — సి. మధ్యలో అల్పపీడనం ఉండి, చుట్టూ అధిక పీడనం గల వాయు స్వరూపంతో కూడి ఉన్న వర్షపాతం

1. 1–బి, 2–ఎ, 3–సి
2. 1–ఎ, 2–బి, 3–సి
3. 1–సి, 2–బి, 3–ఎ
4. 1–ఎ, 2–సి, 3–బి

**35. ఎర్త్ అవర్‌ను ఎవరు నిర్వహిస్తారు?**
1. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్
2. ఐక్యరాజ్య సమితి పర్యావరణ పథకం
3. యునెస్కో 4. ప్రపంచ బ్యాంక్

**36. ‘టోర్నడోలు’ అంటే ఏమిటి?**
1. ఉత్తర అమెరికాలోని మిసిసిపి, మిస్సోరి, మెక్సికో సింధూ శాఖలతో సంభవించే తీవ్రమైన గాలి వాహనాలతో కూడిన సమశీతోష్ణ మండల చక్రవాతాలు
2. ఉత్తర అమెరికాలోని మిసిసిపి, మిస్సోరి, మెక్సికో సింధూ శాఖలతో సంభవించే తీవ్రమైన గాలి వాహనాలతో కూడిన ఉష్ణ మండల చక్రవాతాలు
3. ఉత్తర అమెరికాలో మిసిసిపి, మిస్సోరి, మెక్సికో సింధూ శాఖలతో సంభవించే తీవ్రమైన గాలి వాహనాలతో కూడిన సమ ఉష్ణమండల చక్రవాతాలు
4. ఏదీ కాదు



**గ్రూప్స్, గ్రూప్-డి ప్రత్యేకం**

**జాగ్రఫీ**

**37. జతపరచండి.**
1. టైఫూనులు — ఎ. చైనా, జపాన్, ఫిలిప్పైన్స్ తీరాలు పశ్చిమ పసిఫిక్ తీరాలు
2. హరికేన్స్‌లు — బి. కరీబియన్ దీవులు, మెక్సికో సింధూ శాఖ
3. సైక్లోన్‌లు — సి. హిందూ మహాసముద్రం అరేబియా , బంగాళ ఖాతం
4. విల్లీ విల్లీలు — డి. ఆస్ట్రేలియా

1. 1–బి, 2–ఎ, 3–సి, 4–డి 2. 1–ఎ, 2–సి, 3–బి, 4–డి
3. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 4. 1–ఎ, 2–బి, 3–డి, 4–సి

**38. జతపరచండి.**
1. ఓజోన్ ఆవరణం — ఎ. స్ట్రాటో ఆవరణం
2. సమాచార వ్యవస్థ కల్గిన పొర — బి. ఐసో ఆవరణం
3. మిశ్రమ ఆవరణం — సి.ట్రోపో ఆవరణం

1. 1–ఎ, 2–బి, 3–సి 2. 1–బి, 2–ఎ, 3–సి
3. 1–సి, 2–బి, 3–ఎ 4. 1–ఎ, 2–సి, 3–బి

**39. జతపరచండి.**
1. ప్రశాంత మండలం — ఎ. స్ట్రాటో ఆవరణం
2. థర్మో ఆవరణం — బి. ఐనో ఆవరణం
3. మాగ్నటో ఆవరణం — సి. ఐక్సో ఆవరణం
4. సంక్షుబ్ధి (గందరగోళం) — డి. ట్రోపో ఆవరణం

1. 1–బి, 2–ఎ, 3–సి, 4–డి 2. 1–ఎ, 2–బి,3–సి, 4–డి
3. 1–ఎ, 2–సి, 3–బి 4–డి 4. 1–సి, 2–బి, 3–ఎ, 4–డి

**40. సెల్సియస్ ఫారన్‌హీట్ మాపకాలు ఏకీభవించే ఉష్ణోగ్రత ?**
1. $-40^0$ c 2. $-36^0$ c 3. $+40^0$ c 4. $+36^0$ c

**41. జతపరచండి.**
1. సిక్స్ గరిష్ఠ, కనిష్ఠ ఉపమాపకం — ఎ. ఒక రోజులో నమోదయ్యే గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కొలవడానికి
2. క్లినికల్ థర్మామీటర్ — బి. శరీర ఉష్ణోగ్రత కనుగొనడానికి
3. పైరో మీటర్ — సి. అత్యధిక ఉష్ణోగ్రతల కొలవడానికి
4. క్రయోమీటర్ — డి. అత్యల్ప ఉష్ణోగ్రతలు కొలవడానికి

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2. 1–ఎ, 2–సి, 3–బి , 4–డి
3. 1–బి, 2–ఎ, 3–సి, 4–డి 4. 1–ఎ, 2–బి, 3–డి, 4–సి

**42. జతపరచండి.**
1. భూమి కింది పొరలు వేడెక్కడానికి కారణం — ఎ. ఉష్ణ సంవహనం
2. సముద్ర, భూ పవనాలు ఏర్పడటానికి కారణం — బి. ఉష్ణ వికిరణం
3. సూర్యుని నుంచి ఉష్ణం భూమికి చేరడం — సి. ఉష్ణ వాహనం

1. 1–ఎ, 2–బి, 3–సి 2. 1–సి, 2–ఎ, 3–బి
3. 1–ఎ, 2–సి, 3–బి 4. 1–సి, 2–బి, 3–ఎ

**43. జతపరచండి.**
1. జెట్ విమానాలు సంచరించే వాతావరణ పొర — ఎ. ట్రోపో ఆవరణం
2. సంవాహన క్రియకు దోహదం చేసే పొర — బి. స్ట్రాటో ఆవరణం
3. ఆస్టరయిడ్, తోక చుక్కలాంటి ఖగోళ పొర — సి. మీసో ఆవరణం
4. అంతరిక్ష యాత్రికులు స్పేస్ వాక్ చేసే వాతావరణ పొర — డి. ఎక్సో ఆవరణం

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2. 1–బి, 2–సి, 3–ఎ, 4–డి
3. 1–బి, 2–ఎ, 3–సి, 4–డి 4. 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**44. జతపరచండి.**
1. ప్రపంచంలో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత ప్రాంతం — ఎ. జీవోస్టాక్ (అంటార్కికా ఖండం)
2. ప్రపంచంలో నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత ప్రాంతం — బి. అజీజియా (సహార ఎడారి)
3. ప్రపంచంలో నమోదైన 2వ అత్యధిక ఉష్ణోగ్రత గల ప్రాంతం — సి. ఒమికాన్ (సైబీరియా)
4. ప్రపంచంలో నమోదైన 2వ అత్యల్ప ఉష్ణోగ్రత ప్రాంతం — డి. మృతలోయ సోనారస్ ఎడారి

1. 1–బి. 2–ఎ, 3–సి, 4–డి 2. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3. 1–బి, 2–డి 3–ఎ, 4–సి 4. 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**45. జతపరచండి.**
1. ఉష్ణ మండల ఎడారులు లేని ఖండం — ఎ. ఐరోపా
2. ఎడారులు లేని ఖండం — బి. అంటార్కిటికా
3. అటకామా ఎడారి — సి. దక్షిణ అమెరికా
4. గ్రేట్ ఆస్ట్రేలియా ఎడారి — డి. ఆస్ట్రేలియా

1. 1–బి, 2–ఎ, 3–సి, 4–డి 2. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3. 1–బి, 2–సి, 3–ఎ, 4–డి 4. 1–సి, 2–బి, 3–ఎ, 4–డి

**46. జతపరచండి.**
1. కలహారి, సహార ఎడారి — ఎ. అర్జెంటీనా
2. పెటగోనియా ఎడారి — బి. ఆఫ్రికా
3. గోబీ ఎడారి — సి. ఉత్తర అమెరికా
4. సొనారస్ ఎడారి — డి. చైనా, మంగోళియా

1. 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
2. 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
3. 1–బి, 2–ఎ, 3–డి. 4–సి
4. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి

**47. కింది వాటిలో సరైనది ఏది?**
1. పీడనం ఉష్ణోగ్రతకు విలోమాను పాతంలో ఉంటుంది
2. వాతావరణ పీడనం నీటి ఆవిరికి విలోమాను పాతంలో ఉంటుంది
3. వాతావరణ పీడనం సముద్ర మట్టం నుంచి ఎత్తుకు అనులోమాను పాతంలో ఉంటుంది
4. పైవన్నీ

**48. జతపరచండి.**
1. మిస్ట్రల్ శీతల పవనం — ఎ. ఫ్రాన్స్ ఆగ్నేయ పీఠభూమి నుంచి మధ్యధరా సముద్రం వైపునకు వీచే గాలులు
2. బోరా శీతల పవనం — బి. యుగోస్లేవియా దేశం నుంచి ఎండ్రియా ట్రిక్ సమూహం వైపు వీచే గాలులు
3. బెర్గ్స్ శీతల పవనం — సి. దక్షిణాఫ్రికాలోని డ్రాగన్ బర్గ్ పర్వతాల పశ్చిమ ప్రాంతం గుండా వీచే గాలులు
4. బ్లి జార్డ్స్ శీతల పవనం — డి. ఆర్కిటిక్, అంటార్కిటిక్ ప్రాంతం భూ భాగాల ఉన్నత, అక్షాంశాల మధ్య వీచే తీవ్రమైన గాలులు

1. 1–ఎ, 2–బి, 3–డి, 4–సి 2. 1–ఎ, 2–సి, 3–బి. 4–డి
3. 1–బి, 2–సి, 3–ఎ, 4–డి 4. 1–ఎ, 2–డి, 3–సి, 4–బి

**49. జతపరచండి.**
1. ఫోన్ ఉష్ణపవనం — ఎ. శీతాకాలంలో ఆల్ఫ్ పర్వతాలకు తూర్పుగా స్విట్జర్లాండ్ భూభాగం మీదకు వీచే వేడి పవనాలు
2. చినూక్ ఉష్ణ పవనం — బి. అమెరికా, కెనడా దేశాల్లో రాఖీపర్వతాలకు తూర్పుగా వీచే వేడి పర్వత పవనాలు
3. హర్మట్టన్ — సి.ఆఫ్రికా పశ్చిమ తీరం వెంబడి వీచే వేడి గాలులు
4. సిరాకో — డి. మధ్యధరా సముద్రం మీదుగా ఇటలీ దక్షిణ ప్రాంతం భాగాలకు వీచే గాలులు

1. 1–ఎ, 2–డి, 3–సి 4–బి 2. 1–బి, 2–సి, 3–ఎ, 4–డి
3. 1–ఎ, 2–బి, 3–డి, 4–సి 4. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి

**50. జతపరచండి.**
1. భూ పవనాలు — ఎ. రాత్రి సమయాల్లో భూ భాగం నుంచి జల భాగం వైపునకు వీచే పవనాలు
2. పర్వత పవనాలు — బి. రాత్రి సమయాల్లో పర్వత ఉపరితలం నుంచి లోయ అడుగు భాగం వైపునకు వీచే పవనాలు
3. లోయ పవనాలు — సి. పగటి సమయంలో లోయ అడుగు భాగం నుంచి పర్వత ఉపరితలంపై ప్రాంతాలకు వీచే పవనాలు

1. 1–ఎ, 2–సి, 3–బి
2. 1–బి, 2–ఎ, 3–సి
3. 1–ఎ, 2–బి, 3–సి
4. 1–సి, 2–బి, 3–ఎ

**ఆంజనేయులు**
ఫ్యాకల్టీ, ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్

| జవాబులు : | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 32.3 | 33.2 | 34.2 | 35.1 | 36.1 |
| 37.3 | 38.1 | 39.2 | 40.1 | 41.3 | 42.2 | 43.3 |
| 44.4 | 45.1 | 46.3 | 47.4 | 48.3 | 49.4 | 50.3 |